# పెద్దమనుష్యులు

రచన: (టి.) గోపీచంద్
(తెనాలి)

ఆవూళ్ళో చంద్రుడు పట్టి రౌడీవెధవనీ, పనికి మాలినవాడని ప్రతి పెద్దమనిషి అభిప్రాయం. ఈ విషయం ఊహ తెలియని పసిపాపలు కూడా విన్నారు. ఇక వయస్సుమళ్ళిన వృద్ధులు గోరంతలు కొండంతలు చేయటమే వారి పరమలక్ష్యం. వీరు పుట్టించిన పుకార్లే! చంద్రుడిని ఓ పెద్ద రౌడీగా చేసినవని నా అభిప్రాయం ఎందుకంటే జానకివిషయం అల్లరికొకముందే చంద్రుని పేరే తెలియదు ఆవూళ్ళో. అందరుకుర్రాళ్ల మల్లేనే చంద్రుడుకూడా చదువుకుంటూ, బుద్ధిమంతుడుగా వుండేవాడు. ఇటువంటివాడు జానకి విషయాలలో జోక్యం కలుగజేసుకొని గొప్ప రౌడీ అనిపించుకోటం చాలా ఆశ్చర్యకరమైన సంగతి. ఆవూరికి మూడుమైళ్ళ దూరానవుండే ఓ చిన్న బస్తీలో చదువుకోసం వెళ్తుండేవాడు ప్రతి రోజూ. మధ్యవుండే పొలాలూ, పచ్చని పచ్చిక బయళ్ళూ, చెరువులూ, పిల్లకాల్వలూ, తోటలూ తోపులూ అతన్ని విడువరానంత స్నేహంచేసుకొని ఆనందంలో ముంచివేసేయి. అతని ఆనందంలో సగపాలు పంచుకొన్న జానకికూడా ఆ నిర్మల ప్రశాంతజీవులకు స్నేహితురాలు. జానకి ఆవూళ్లో పేరుమోసిన మోతుబరి రైతు వెంకట్రామయ్య ఏకైకకుమార్తె. తల్లి చిన్నప్పుడే చనిపోగా తండ్రిప్రేమే ఆమెకు సర్వస్వం ఇప్పటివరకూ. అందుకనే వ్యక్తురాలై రెండు సంవత్సరాలైనా పదహారేళ్ళ ప్రాయపు నవయౌవన జీవనంలో కడుగుపెట్టిన జానకి ఇంకా వివాహం చేసుకోలేదు. ఆమెకు చేసుకోందామని బుద్ధికూడా పుట్టలేదు... చంద్రుడూ జానకీ చిన్నప్పట్నించి స్నేహితులు. ఎప్పుడూ తోటల్మటీ పొలాలంబడీ తిరుగుతూ ఇద్దరు కేరింతాలు కొడ్తూ సంతోషంగా జీవితం గడిపేవారు. వూరి బయటవున్న వెంకట్రామయ్యగారి మామిడి తోటలో ఇద్దరూ ప్రకృతి విద్యాలాసంతో రాగాలాడుతుండేవారు. ఒక్కొక్కప్పుడు చంద్రుడు బడికూడా ఎగ్గొట్టి ఆ మామిడి తోటలో కాలంగడిపేవాడు ... ఇట్లా కొంత కాలం గడిచింది- కాలంతోబాటే వారిద్దరి పంచభూతమిళితమైన శరీరాలలోనూ మార్పు వచ్చింది. కాని ఇప్పటికీ వారిద్దరి ఆటలూ, పాటలూ, వనవిహారాలూ మాత్రం ఆగలేదు. ఇదే కాకులతో మూగివున్న లోకానికి కంటయుతమైంది

వ్యక్తురాలైన ఆవిడ కన్నెత్తి బయట ప్రపంచాన్ని చూడకూడదనే సిద్ధాంతాన్ని వూళ్లో మా లక్ష్మమ్మ అరుగుమీద కూర్చుండి పెద్దమనుష్యులంతా నమ్మేసిన సంప్కర్తలు! అందుకనే అరుగు ఇదివరకటికంటే ఎక్కువమనిషితో నిండి వుండేది జానకి విషయంలో తనుకేదో జోక్యం వుందన్నట్లు పనికిమాలిన వెధవలని వీరిని అనవచ్చు. కాని ఒక్కడికి పిల్లికి గంటకట్టడం తెలియదు. ఒక వేళ చెప్పినా "[illegible] కొంటాను మీకెందుకు పొండి" అని వెంకట్రామయ్య నోటివెంబడి వినాల్సి వస్తుందని అందరకు తెలుసు; అందుకనే ఇంతవరకూ ఎవరూ చెప్పలేదు- కాని వూరుకుంటే ఎట్లా? సంఘాన్ని ఉద్ధరించి కుళ్లు పెంచొద్దూ! ఒక ఆలోచన తట్టింది అరుగుకెక్కిన పెద్దమనుష్యులకి_ ఇంకేం వూళ్ళో పెద్దపుకారు లేచింది_ ఎవరినోటమ్మట విన్నా ఆమాటలే; ఏ ఆడామెను చూచినా ముక్కుమీద వేలే!

"పెద్దమనిషై పెండ్లికొచ్చిన జానకి మామిడి తోటలో...చంద్రుడితో కులాసాగా గడుపుతోంది—" ఇదేఅపనింద ఎక్కడ విన్నా-

ఇక సహించలేకపోయాడు వెంకట్రామయ్య. ఊర్లో తలెత్తుకు తిరగలేనని భయం వేసింది! జానకిని నిలదీసి అడిగాడు ఒకసారి నిజం చెప్పమని!

"నామీద .. నీకనుమానా నాన్నా" కన్నీళ్ళతో అడిగింది జానకి.

కన్నీళ్ళుచూచి వెంకట్రామయ్య హృదయం తరుక్కుపోయింది! చేతితో స్పృశిస్తూ "ఎంత మాటన్నావ్ తల్లీ కాని లోకానికి దడవాలమ్మా నీభవిష్యత్తు కోసం" అన్నాడు.

తండ్రిఒడిలో తలపెట్టి గడ్డం వేళ్ళతో నిమురుతూ "నాన్నా చంద్రునిమనస్సు ఎంత మంచిదనుకొన్నావ్. ఎంతప్రేమనామీదఅన్నయ్య లేనిలోపం తీరింది. కాని ఆవెధవలు .." అంది!

"ఔనమ్మా! ఆవెధవలకే మనం భయపడాలి నామాటవిని ఇప్పట్నించీ ఎక్కడికీ పోవద్దుతల్లీ! లేకపోతే నేను భరించలేను ఆపనిందలను" చెప్పి పొలానికిపోయాడు వెంకట్రామయ్య.

ఆరోజే పాలేరుతో ఉత్తరంముక్క యిచ్చి పంపింది తోటలోనికి; వుత్తరంచూచి నిర్ఘాంతపోయాడు చంద్రుడు. "చంద్రుడూ ఇదివ్రాయటానికి నాకెంత బాధగావుందో చెప్పలేను... మనిద్దరి ప్రేమను పాపిష్టి పెద్దలు శంకించారట... కనక ఇక్కడినుంచి. నేను...నిన్ను...కలుసుకోకూడదని మా నాన్న చెప్పాడు...అబ్బా... నువ్వుబాధపడక! మునుపటివలెనేనన్ను ప్రేమతో నీమనస్సులో పెట్టుకొని చెల్లెలవలె చూస్తానని వుత్తరంవ్రాసి ఈపాలేరుతో పంపించేవరకూ నా మనస్సు .."

నీచెల్లెలు జానకి

లేఖంతాచదివి ఓ పెద్దనిట్టూర్పు విడిచాడు చంద్రుడు. ఆమె కోరినవిధంగానే వ్రాసి పంపిచ్చాడు; వ్రాసేటప్పుడు అతనికలం...హృదయం కాగితం ప్రపంచం ఏంగుళో వణికినయ్! ఐనా జానకి సుఖంకోసం తను వ్రాయాలి! వ్రాశాడు! వుత్తరం అందినా జానకి హృదయంలో శాంతి లేదు! ఇక వెనుకటి విహారాలూ చంద్రుడూ.. జ్ఞాపకం వచ్చినప్పుడూ క్రుంగిపోయేది!

ఇక్కడ చంద్రునికి అల్లాగేవుంది- ఇక ఎవర్తో మాటలుచెప్తాడు? పాటలు వినిపిస్తాడు? ఆ మామిడిచెట్టుక్రింద కూర్చొని విచారంగా ఆలోచిస్తూండేవాడు... ఇట్లా కొన్నిరోజులు గడచినతర్వాత చంద్రుని కొకవిషయం తెల్సింది- అది జానకి వివాహంసంగతి- అప్పటినుంచీ అతనికి ఈ ప్రపంచం ఒక అంధకారపు గోళంవలె కన్పించి.. పర్వాత జానకిలేఖ ఒక జ్యోతివలె కన్పించేది-

"నువ్వు బాధపడక మునుపటివలెన ప్రేమతో చెల్లెలవలె "అక్షరాలు మాటిమాటికీ చదువుకొన్నాడు- చెల్లెలవలె..! ఔను శుభంగా చెల్లెలవలె వివాహం జరుగుతుంటే తను దుఃఖపడ్డ అమంగళంకదూ... అంతే చిరునవ్వుతో లేచి నుంచున్నాడు- ఆ లేఖను చేతిలో ఉంచుకొని మామిడిచెట్టువైపు చూచి గట్టిగా అరిచాడు" తప్పకుండా జానకి కోరిక... ఆచరిస్తాడు "అని శపథం చేశాడు- అతని హృదయంలో ఏదో నవ్య తేజస్సు ప్రవేశించి సోదరి ప్రేమలో పవిత్ర మంగళగీతికను అందించింది- సంతోషంతో గ్రామంవైపు మరలాడు-

ఇంటికొస్తున్న చంద్రుణ్ణిచూచి ప్రతివాళ్లూ పామునిచూచినట్లు చూచి తొలగిపొయ్యేవాళ్లే! చంద్రుడివేమీ లెక్కచేయలేదు- జానకి వివాహలగ్నం ఆనాడేనని చంద్రుడికి తెల్సు సైకిలేసుకుని బస్తీవెళ్ళాడు జానకికి ఏదైనా చదివింపులకు తెద్దామని వెళ్ళి మంచి విలువైన చీరె ఒకటి రకరకాల జాకెట్టుగుడ్డలు ఐదు (జానకి ఇష్టపడేవి) తీసుకువచ్చాడు-

వివాహం ప్రారంభమైంది. వరుడుజానకిమెళ్లో మంగళసూత్రం కట్టిన అనంతరం చదివింపులు ప్రారంభమైనాయ్! అప్పుడే వివాహమంటపం చేరుకొన్న చంద్రుడ్నిచూచి కలకలం ప్రారంభమైంది. వూరిపెద్దలంతా లుంగోమున్నారు! అదివరకు మబ్బులు దట్టంగావున్న ఆకాశంనుంచి గొప్పవర్షం కురవటం ప్రారంభమైంది! వివాహమంటపమంతా గోలతో నిండింది! వూరిపెద్దల్ని తిడుతూ కయ్యానికి కాలుదువ్వ సంసిద్ధుడైన చంద్రుడ్నిచూచి వెంకట్రామయ్య బ్రతిమలా

(16పేజీలో)

శేఖర్ ఒళ్ళు మండిపోయింది_ తానుద్యోగం చేస్తాడా? ఒకడి క్రిందా? ఛీ అంతకన్నా...

గడియారం నీరసంగా మూడు కొట్టింది?

శేఖరం కారులో స్టీరింగ్ వీల్ పట్టుకొని కూర్చున్నాడు? గేటు దాటి కారు నెమ్మదిగా వేగాన్ని పొందుతూంది,

అరగంట దాటేసరికి కారు ఊరవతల నిర్మానుష్యమైన రోడ్డులో పోతోంది? వేగంగా చాలా వేగంగా దురదృష్టవంత వేగంగా?

శేఖరానికి తెలుసును ఇంక తానేమీ చెయ్యకూడదని? ఏమన్నా చేస్తే తను మళ్ళా బ్రతకవలసిందే! దరిద్రపు బ్రతుకు-

... .. ..

గోలచేస్తూ కారు బ్రేకులు పడ్డాయ్! వణకుతూ రోడ్డుప్రక్కన పడ్డ ఒక ముసలి ప్రక్క నిలిచింది ఆ కారు

ముసలి ఏడుస్తూ అన్నాడు- "చచ్చిపోదును బాబూ ఎంత జోరుగా నడిపేశారు!"

శేఖరం ఏదో ఆలోచించి అన్నాడు .. నీ ఇల్లెక్కడ తాతా?"

వణుకుతూ తాత అన్నాడు. "ఇల్లేమీ లేదు బాబూ నాకు ఎవ్వరూ లేరుకూడా .. ఇలాగే తిరుగుతూ జీవనం గడుపుతూంటాను"

శేఖరం మళ్ళా ఆలోచనలో పడ్డాడు... పండిపోయిన వృద్ధుకి ఇన్ని కష్టాలలోను జీవితం రావాలి! ఎందుకో? అతనిదే అడిగాడుకూడా...

ముసలి అన్నాడు... "చచ్చి సాధించేదుంది బాబూ? "

శేఖరం మాట్లాడలేదు . జేబులోని ఒక నోటుతీసి వాడి చేతిలో పెట్టాడు ...

కారు వెనక్కి మళ్ళింది... వేగంగా పోతోంది పట్టణంవైపు .. త్వరలోనే అది శేఖరం ఇంటిదగ్గర ఆగింది... ... ...

♦ ♦ ♦

శేఖరం ఫోను తీశాడు...

"నేను... శేఖరం... ఇల్లూ, కారూ... రేపు వేలం వెయ్యదలచుకొన్నాను ...... ఆ! .."

అతను లోపలికి వస్తూంటే నీరసంగా అడిగింది శశి- "ఎక్కడకు వెళ్ళారు?"

తడుముకోకుండా అతనన్నాడు "ఉద్యోగం కోసం"

★

---

( 14 పేజీ తరువాయి )

డాను పెళ్ళిపొమ్మని_ ఈ రసభాసను చూచి పెళ్ళికొడుకు గర్జించాడు_ 'అన్యాయం చేశారని' చంద్రుడు తను తెచ్చిన చదివింపుల మూటను వెంకట్రామయ్యకిచ్చి వెళ్ళాడు_ పెళ్ళికొడుకు ఒప్పుకోలేదు .ఆమూటను చూపించి వెంకట్రామయ్యను జానకిని తూలనాడాడు! మూటవిప్పి చూచారు! లేఖ కనపడింది...అవుద్రేకంలో వెంకట్రామయ్య లేఖను జానకి మొఖాన కొట్టాడు- "ఇక సుఖపడూ వెధవలం" జానకి లేఖవిప్పి చూసింది. చూచి. .చూడటం ..అంతే మొదటి మాట! "సోదరీ"_ ఈలోకంతో బంధాలు తెంచుకొంది; వివాహమంటపంలో శవం జానకి నచ్చి పోయింది! ఈవార్త అప్పుడే మామిడితోటలో కూర్చొనపోతున్న చంద్రుడు విన్నాడు_ అంతే మరుసటి క్షణంనుంచి అతను ఉన్మాదుడు... రౌడీ ..దోపిడికాడు- అప్పట్నించి అతనివెంట కర్రలో కత్తిలోవున్న గేక పెద్దమురా ..ఎందుకు; జానకిలాంటి వాళ్ళుంటారని! ఆ పెద్దమనుష్యులు నిత్యం, చావుదెబ్బలు అనుభవించటానికి! అతనుమట్టును మామిడిచెట్టును మాత్రం విడిచి పెట్టడు_ అతనిపుడా గ్రామంలో తిరుగుతుంది-